RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక


ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 శనివారం06 జులై2024 పేజీలు : 6 Digital Edition

# కాంగ్రెస్ లో చేరిన భారాస
# గద్వాల ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక డెస్క్:

భారాస గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి కాంగ్రెస్లో చేరారు. శనివారం ఆయన జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నివాసానికి వచ్చారు. సీఎం ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భారాస గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి కాంగ్రెస్లో చేరారు. శనివారం ఆయన జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నివాసానికి వచ్చారు. సీఎం ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్రెడ్డి, దానం నాగేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అలంపూర్, గద్వాలలో భారాస నెగ్గగా మిగిలిన 12 చోట్ల కాంగ్రెస్ గెలిచింది. ఇప్పుడు గద్వాల ఎమ్మెల్యే హస్తం గూటికి చేరడంతో ఇక అలంపూర్లో తప్ప మిగిలిన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులే ఉన్నట్లవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చడంతో పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా కృష్ణమోహన్రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ సలహాదారుగా
# కే కే

మన సాక్షి గొంతుక డెస్క్::

తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె. కేశవరావును నియమిస్తూ రాష్ట్ర సర్కారు శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రజా వ్యవహారాల విభాగం(పబ్లిక్ ఎఫైర్స్) సలహాదారుగా ఆయనను క్యాబినెట్ మంత్రి హోదాలో నియమించింది.తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె. కేశవరావును నియమిస్తూ రాష్ట్ర సర్కారు శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రజా వ్యవహారాల విభాగం(పబ్లిక్ ఎఫైర్స్) సలహాదారుగా ఆయనను క్యాబినెట్ మంత్రి హోదాలో నియమించింది. ఇటీవల కేకే.. భారాస నుంచి కాంగ్రెస్లో చేరారు. భారాస రాజ్యసభ సభ్యుడిగా గతంలో ఎన్నికైన ఆయన కాంగ్రెస్లో చేరగానే తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను సలహాదారుగా నియమించింది. ఎంపీగా సుదీర్ఘ అనుభవం ఉండటంతో పాటు గతంలో భారాసకన్నా ముందు కాంగ్రెస్లో ఉన్న సమయంలో ఆయన పలు పార్టీ పదవుల్లో పనిచేశారు. ఆయన అనుభవం అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికి ఉపకరిస్తుందని సలహాదారుగా నియమించినట్లు తెలుస్తోంది.



# ఓబస్సులో పురుడుపోసిన మహిళా
# సిబ్బందికి సన్మానం

మన సాక్షి గొంతుక డెస్క్

ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్లోశనివారంఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్  వారిని ఘనంగా సన్మానించారు: ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడుపోసిమానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్లో శనివారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్  వారిని ఘనంగా సన్మానించారు. బస్సులో జన్మించిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాసు అందిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.



# చెడు సాంప్రదాయానికి నాంది
# పలుకుతున్నారు

మన సాక్షి గొంతుక న్యూస్  డెస్క్:

రాష్ట్రంలో చంద్రబాబు భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. మునుపెన్నడూ రాష్ట్రంలో లేని చెడు సంప్రదాయానికి సీఎం చంద్రబాబు నాయుడు నాంది పలికారని విమర్శించారు. టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడి కడప రిమ్స్ చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్త అజయ్కుమార్ రెడ్డిని వైఎస్ జగన్ పరామర్శించారు.

రాష్ట్రంలో చంద్రబాబు భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. మునుపెన్నడూ రాష్ట్రంలో లేని చెడు సంప్రదాయానికి సీఎం చంద్రబాబు నాయుడు నాంది పలికారని విమర్శించారు. టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడి కడప రిమ్స్ చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్త అజయ్కుమార్ రెడ్డిని వైఎస్ జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. టీడీపీ చేస్తున్న దాడులను వెంటనే ఆపేయాలని సూచించారు. దాడులు ఆపకపోతే అవే వాళ్లకు తిప్పికొడతాయని టీడీపీ గుర్తించాలని హెచ్చరించారు.



# 22 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు?

మన సాక్షి గొంతుక/న్యూ ఢిల్లీ

:జూన్ 18వ లోక్‌సభ కొలు వుదీరిన విషయం తెలిసిం దే. జూన్ 24వ తేదీన 18వ లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభం కాగా.. జూన్ 26న ఓం బిర్లా వరుసగా రెండోసారి లోక్ సభ స్పీకర్ గా ఎన్నికయ్యారు.బి ఇక తొలి సమావేశాలు ముగియడంతో ఇప్పుడు కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాలు ప్రారంభం కానున్న ట్లు పార్లమెంటరీ వ్యవహా రాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం ప్రకటించారు.ఆగస్టు 12 వరకూ ఈ సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ప్రవేశపెట్ట నున్నట్లు వెల్లడించారు.బిఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యం తర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నిక ల అనంతరం పూర్తిస్థాయి లో బడ్జెట్ ప్రవేశపెట్టను న్నట్లు ప్రభుత్వం అప్పట్లో తెలిపింది.బిబిఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశ పెట్టనున్నారు...



## వాట్సప్‌లోనూ వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ




ఇందుకోసం‘వాట్సప్‌చాట్‌బాట్’సేవలనుతీసుకొచ్చింది. వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చు. మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో ‘ఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్’ పేరుతో పొందుపరుస్తోంది.

నలుగురు ఉగ్రవాదుల ను హతం చేసిన జవాన్లు

మన సాక్షి గొంతుక డెస్క్:కశ్మీర్లో శనివారం జరిగిన రెండువేర్వేరు ఎన్కౌంటర్లలో ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోగా, నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గాం జిల్లా ఫ్రిసాల్ చిన్నిగాం వద్ద జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు, ఒక జవాను ప్రాణాలు కోల్పోయారు. ఇదే జిల్లాలోని మోదెర్గాం గ్రామం వద్ద జరిగిన మరో ఎన్కౌంటర్లో ఒక జవాను మరణించాడు.చిన్నిగాం ప్రాంతంలో ఉన్నారన్న సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, ఆర్మీ, సీఆర్పీఎఫ్ జవాన్లు కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి.

## ప్రభుత్వపాఠశాలలో
# ఉపాధ్యాయుల కరువు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.





అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్.
ఇజ్జగిరి బాల్ లక్ష్మి

గత నెల రోజుల క్రితం ఊరు వాడ తిరిగి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు ఇప్పుడు ఇప్పుడు మాత్రం ఇక్కడ ఉపాధ్యాయులు కరువాయే,జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం ప్రాథమిక కొన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు, సుమారు 50 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు ఉపాధ్యాయులు మాత్రం ముగ్గురే ఉండటం విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనకు గురైతున్నారు, ఇక్కడ హెచ్ఎం గా విధులు నిర్వహించిన బి లక్ష్మయ్య పదవి విరమణ పొందారు, మిగతావారు ఈ మధ్య జరిగిన బదిలీలలో ముగ్గురు ఉపాధ్యాయులు వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిపోయారు, ఇక్కడికి మాత్రం ఎవరు రాకపోవడం గమనార్హం.బండ నాగారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఇజ్జగిరి బాలలక్ష్మీ మాట్లాడుతూ, మరియు గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు, డీఈవో ఇట్టి విషయంపై స్పందించి, ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను వేరే వారు వచ్చేంతవరకు రిలీవ్ ఆర్డర్ ఇవ్వొద్దని, ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు పాఠశాలను నడపడం కష్టమైన పని అని, పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యార్థుల చదువుపై, ఉన్నతాధికారులు త్వరగా స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

# బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి

## సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పిస్తూ

### నేడు రవీంద్ర భారతిలో జరగబోయే ఎమ్మార్పీఎస్ రజితోత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు





జులై 7 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ప్రధాని సమసమాజ స్థాపనకై కృషిచేసిన కృషిపలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి,దండోరా రజితోత్సవాలు కరపత్రాన్ని రిలీజ్ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుమ్మరి కుంట్ల గణేష్ మాట్లాడుతూ చాటింపులకు పెళ్లిళ్లకు చావులకు ఫలితం పరిమితమైన మాదిగ హక్కుల ఉద్యమం మొదలైన నుండి 30 సంవత్సరాలు రజతోత్సవాలు జరుపుకుంటున్న నా మాదిగ జాతి శబ్దం నా డబ్బుకు ఘనమైనటువంటి రజతోత్సవాలు జరుపుకోవడానికి ప్రతి పల్లె నుండి ఢిల్లీ వరకు 30 వసంతాలు 7 జులై 1994 పూర్తి చేసుకున్న మన మహా శబ్దం డప్పుకు మాదిగ కులంలో పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యతగా జులై 7న దండోరా పుట్టిన సంబరాలను అంబరాలకు తాకేటట్లుగా ప్రతి మాదిగ ఇంట్లో పండుగ జరపాలి పదునైన ఆరే పని కత్తి పాంద్రాయి పని గూటం తోలు లంద మన వృత్తిలో భాగమైన ప్రతి పనిముట్టును జూలై 7 తారీఖున గుర్తుచేసుకొని ఘనంగా సత్కరించుకుందాము ఆత్మకూరు మండలం నుండి వేలాదిగా రాజతోత్సవాలకు తరలిరావాలని కుమ్మరి కుంట్ల గణేష్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తుపుల స్వామి మాదిగ,ఆత్మకూరు మండల ఇంచార్జ్ మేడి శ్రీనివాస్ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు పంది రవీందర్ మాదిగ,సంఘపాక స్వామి మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షుడు కదిరే నవీన్ మాదిగ, మండల నాయకులు వస్తువుల ఎల్లయ్య మాదిగ,మేడి చంద్రయ్య మాదిగ,మేడి బాలకృష్ణ మాదిగ, కదిరే దశరథ మాదిగ,గట్టు శంకర్ మాదిగ,మేడి నర్సింగరావు మాదిగ, కొమ్ము ముత్తయ్య మాదిగ తదిరులు పాల్గొన్నారు,

## మాజీ ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానం



**జులై 7 మన సాక్షి గొంతుక**

ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా నివాస గృహంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు ముద్దసాని వెంకటేష్ గౌడ్,తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా ని,తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి,శాలువ కప్పి ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మార్పీఎస్ శంషాబాద్ మండల అధ్యక్షులుగా
# మంచర్ల విజయ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

మన సాక్షి గొంతుక /శంషాబాద్



ఎమ్మార్పీఎస్ జూలై 7న ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాబాద్ ఎమ్మార్పీఎస్ మండల శాఖ సమావేశం కావడం జరిగినది.శంషాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మా%శీ%చర్ల విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎస్సిల వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండా.... జాప్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్రం వైఖరికి నిరసనగా.ఎం.ఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 7న వర్గీకరణ సాధనకై శంషాబాద్ మండల్ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఇందిరా పార్కు దీక్ష కు వందలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని విజయకుమార్ పిలుపునిచ్చారు.

## ఫిజిక్స్ టీచర్ గా మారిన మెదక్ జిల్లా
# కలెక్టర్ రాహుల్ రాజ్

మన సాక్షి గొంతుక /న్యూస్ మెదక్ ప్రతినిధి



స్థానిక నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో ఉన్న జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల, అంగన్వాడి కేంద్రము, పల్లె ప్రకృతి వానలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ,అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. పిల్లల హాజరు శాతం రికార్డులు పరిశీలించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి మొక్కలునాటుతున్నారు ఎలా సంరక్షిస్తున్నారుఎన్ని మొక్కలు పెంచుతున్నారు మొక్కలు బ్రతకడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.జడ్పిహెచ్ఎస్ పెద్ద చింతకుంట లో పదవ తరగతి విద్యార్థులతో ఫిజిక్స్ టీచర్ గా మారి ఫిజిక్స్ పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు ఫిజిక్స్ ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ ఫిజిక్స్ లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద చింతకుంట గ్రామంలో ఉన్న పాఠశాలలో బదిలీల అనంతరం సరిపడా ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్లో పది శాతం జీపీఏ అందరూ సాధించాలని అన్నారు. పాఠశాలలో చెట్ల యొక్క పచ్చదనం చాలా ఆహ్లాదకరంగా ఉందని పాఠశాల నిర్వాహకులను అభినందించారు. పాఠశాలలో 300 మొక్కలను పెంచడం గొప్ప విషయం అన్నారు. రానున్న కొద్ది రోజుల్లో "గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్" అనే వినూత్న కార్యక్రమం కోసం చర్యలు చేపట్టాలని" గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్" కోసం జిల్లాస్థాయిలో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి కి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో ,
## తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహణ

### ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02.30 గంటల వరకు దరఖాస్తులు స్వీకరణ

### మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.రమాదేవి

మనసాక్షి గొంతుక /న్యూస్ మెదక్ ప్రతినిధి




సోమవారం నుండి జిల్లాలోని ఆర్డీవో అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఆయా మండలానికి సంబంధించిన సమస్యను సంబంధిత ఆర్డీవో కార్యాలయాలు మండల తాసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు రూపంలో అందజేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

శనివారం ఆర్డిఓ కార్యాలయం నుంచి ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యూల్ పై ప్రజలు దరఖాస్తు చేయాలనే అంశంపై తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ల్లోను, మీ సేవా కేంద్రాల్లోను ప్రజలకు తెలిసే విధంగా స్పష్టంగా తెలుగులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి తహసిల్దారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజలు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వడానికి వస్తున్నారని, పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో %=.ఐ.వా%, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు దూరా భారంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గనున్నాయని ఆమె పేర్కొన్నారు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02.30 గంటల వరకు తాసిల్దాకార్యాలయాల్లోను, ఆర్డిఓ కార్యాలయాల్లో నందు ప్రజావాణి ప్రారంభం అవుతుందని, అన్నారు

# ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

## నర్సాపూర్ బస్టాండ్ లో నీరు నిలవకుండా చూడాలి

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

## ప్రతిష్టాత్మక ఉచిత బస్సుతో మహిళలకు విద్యార్థులకు ఎంతో లబ్ది

నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ని బస్టాండును ఆకస్మిక తనిఖీ , బస్సు సౌకర్యం ,జీరో టికెట్ పై ప్రయాణికులతో మాట ముచ్చట

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మన సాక్షి గొంతుక న్యూస్/మెదక్ ప్రతినిధి



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నీ బస్టాండ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.

బస్టాండ్ చుట్టూ కలియ తిరుగుతూ అన్ని రోడ్లను, భవనాలను , రికార్డులను, అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నర్సాపూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు అసౌకర్యాలు కల్పించవద్దని , వర్షాకాలంలో నీరు నిలవకుండా జాగ్రత్త పడాలని, బస్సుల వేళలో సమయపాలన పాటించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఉచిత బస్ మహిళలకు గ్రామీణ ప్రాంతం నుంచి మండల కేంద్రాలకు ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఉచిత ప్రయాణంపై మహిళలను ప్రయాణికులను తో ముచ్చటించారు.

ప్రయాణికులు జీరో చార్జి పై మహిళ సంతోషం వ్యక్తం చేశారు అని తెలిపారు.

గ్రామ ,మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ఏలాంటి పర్మిషన్లు లేకుండా భవనాల నిర్మిస్తే చట్టరిత్య కఠిన చర్యలు చేపడతామన్నారు. భవన నిర్మాణాలు చేపట్టేవారు ప్రభుత్వ అనుమతితో భవన నిర్మాణాలను చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, తాహాసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జూనోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మన సాక్షి గొంతుక/ న్యూస్ మెదక్ ప్రతినిధి

ప్రజలకు జంతువుల నుండి సంక్రమించే జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, పెంపుడు జంతువులకు యాంటి రాబిట్ వాక్సిన్ వేయలని, జులై ఆరో తేదీని జూలోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల నివారణ అవగాహన కార్యక్రమంను నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని పశు వైద్యశాలలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ

ప్రభుత్వ వెటర్నరీ దావకానాల్లో పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయాలన్నారు.

జూనోటిక్ వ్యాధికి వ్యతిరేకంగా అవగాహన పెంచడానికి మనం ప్రతిసంవత్సరం ఈ రోజును గుర్తుచేసుకుంటున్నమని,

మూగజీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత ఎంతో అవసరం. మనం ఎంతో అభిమానంగా పెంచుకునే కుక్కల నుంచి ర్యాబిస్, గజ్జి, పశువులు, గొర్రెలు, మేకలు వంటి గడ్డి తినే జంతువుల నుంచి ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు మనుషులకు సోకుతాయని ,ఈ సంక్రమిత వ్యాధులనే జూనోసిస్ వ్యాధులు అంటారు. ముఖ్యంగా వీధి కుక్కల నుంచి ర్యాబిస్ వేగంగా వ్యాపించి ప్రాణాంతకంగా మారుతుంది. పశువుల నుంచి మనుషులకు తరచుగా వచ్చే మరో వ్యాధి ఆంత్రాక్స్. దీన్ని దొమ్మ రోగం అని కూడా పిలుస్తారు. మనుషుల్లో చర్మంతో పాటు పేగులు, ఊపిరితిత్తులకు సోకే ఈ వ్యాధి అత్యంత ప్రమాదం. పశువులు, గొర్రెలు, మేకలు, గాడిదలు, గుర్రాల్లో ఆంత్రాక్స్ చాలా వేగంగా విస్తరిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

కూచన్ పల్లి గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ

మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా చూడాలి

పిచ్చి మొక్కలు తొలగించాలి, పాడుబడిన బావులను కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలి

అంగన్వాడీలలో విద్యార్థులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి
ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలి

–జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మన సాక్షి /గొంతుక న్యూస్ మెదక్ ప్రతినిధి



హవేలీ ఘనపూర్ మండలంలోని కూచన్ పల్లి గ్రామాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగాతనిఖీ చేశారు.

గ్రామంలో వాడలను ,అంగన్వాడీ కేంద్రాలను, మురికి కాలువలు పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సిసి రోడ్లను మురికి కాలువను పరిశుభ్రంగా ఉంచాలని , నీరు నిల్వకుండా ఉండాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, అంగన్వాడీలో పిల్లలకు, బాలింతలకు పౌష్టికరమైన ఆహారాన్నిఅందించాలన్నారు.

మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు.

వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.

అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు వ్యాధి

# నిరోధక టీకాలు



జులై 7 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు,ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం మమత మాట్లాడుతూ చిన్న పిల్లలకు నెల నెల క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని అన్నారు ,ఎక్కడ వీలుంటే అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలోనే టీకాలు వేయించాలని కోరారు,మీరు వేయించే టీకాలే రేపటి వారి భవిష్యత్ కి వ్యాధి నిరోధక మందు అని అన్నారు,టీకాలు వేయించకుంటే రక రకాల ఇన్ఫెక్షన్లు పిల్లలకు వస్తాయని వాటిని తట్టుకొనే శక్తి వారికి ఉండదు అని అందుకే సమయానికి టీకాలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి , వైష్ణవి తదితరులు పాల్గొన్నారు,

# అద్దంకి దయాకర్ కు

## పదవి ఇవ్వాలి తొర్ర విష్ణు



జులై 7 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త,జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని లేకపోతే శాసన మండలి సభ్యులుగా అవకాశం ఇచ్చి మంత్రిని చేయాలని కోరారు,బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్తున్న మన కాంగ్రెస్ పార్టీ అద్దంకి ని మాత్రం ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,వెంటనే ఏ ఐ సి సి పెద్దలు,పీసీసీ పెద్దలు చర్చలు జరిపి అద్దంకి దయాకర్ కి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు . పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించాలని కోరారు .జిల్లాలో కొత్తగా ఎవరు పార్టీలోకి వచ్చిన స్థానిక పార్టీ కార్యకర్తల అనుమతి తీసుకోవాలని డీసీసీ అధ్యక్షులను కోరారు,

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

జిల్లా ఇంఛార్జి మంత్రి , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నీ గ్రేటర్ హైదరాబాద్ %మీూా% లతో కలిసి వినతిపత్రం ఇచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే

మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా



ఉప్పల్ నియోజవర్గ అభివృద్ధికి సహకరించి నిధులను కేటాయించాలని జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు %ణతీ దీ=% అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

సానుకూలంగా సంధించిన మంత్రి గారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరిక మేరకు ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ %మీూా% లు సుధీర్ రెడ్డి, గోపీనాథ్ , కృష్ణారావు, వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, అరిక పూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక



# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

**శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పండ్ల మొక్కను నాటిన**

**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారా కుమార్ గౌడ్**



**మన సాక్షి గొంతుక /జులై 06(రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. సారా కుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ లేకుంటే జన్ సంఘ్ లేదు. జన్ సంఘ్ లేకుంటే భారతీయ జనతా పార్టీ లేదు, కాశ్మీర్ 370ఆర్టికల్ రద్దు అనే ఎజెండా ఉండేది కాదు అని అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ నహి చలుంగా, చలుంగా అనే నినాదం తో ముందుకెళ్లారు అని అన్నారు.అలాగే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మోదీ పిలుపు మేరకు

సారా కుమార్ గౌడ్ ఒక పండ్ల మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా వడ్ల అరవింద్

**నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్**

**మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-**

బిజెపి పార్టీ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు నూతనంగా ఎన్నికైనా వడ్ల అరవింద్. శనివారం జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం నర్సప్ప గూడ గ్రామానికి చెందిన వడ్ల అరవింద్ ను రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు తెలిపారు.ఈ మేరకు ఆయనకు రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధికార ప్రతినిధి వడ్ల అరవింద్ మాట్లాడుతూ,,నాపై నమ్మకాన్ని పెట్టి నన్ను జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షులకు నాకు సహకరించిన నియోజకవర్గం,మండలాల అధ్యక్షులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గ మండలాల ఆయా శాఖల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బతుకమ్మ కుంట వాకర్స్ అసోషియేషన్ నూతన కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణ బతుకమ్మ కుంట వాకర్స్ అసోషియేషన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప రెడ్డి,గౌరవ సలహాదారులుగా మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున లింగయ్య,వాంకుడోత్ అనిత బీకోజీ,నారోజు రామేశ్వర చారి,అధ్యక్షులుగా బైరు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా పాముకుంట్ల మధుకర్ గౌడ్,కాముని లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా తిప్పారపు విజయ్,సహాయ కార్యదర్శులు గా సిద్ధం శివకుమార్,మడికొండ వెంకటేశ్వర్లు,మారాటి శ్రీశైలం,కోశాధికారిగా ఏండ్రు వైకుంటం,కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉల్లెంగుల సందీప్,ప్రచార కార్యదర్శిగా ఉపేందర్ కాసాని,కార్యవర్గ సభ్యులుగా దామెర రాజు,భూ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సుదగాని కుమార స్వామి గౌడ్,బానోత్ హరిలాల్,పంగా దేవేంద్ర లను ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

జనగామ జిల్లా కేంద్రంలోని ఏబీవీప్రభుత్వఎయిడెడ్ హైస్కూల్లో విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ టీచర్స్ సహకారంతో ఉచితంగా నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్కూలు సెక్రెటరీ,కరస్పాండెంట్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ పేద పిల్లలకు టీచర్స్ ఉచితంగా నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం హర్షణీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం శోభ కిరణ్,కొత్తూరువాసు,జైనశశికళ,ఎర్రంరాజ్యలక్ష్మి,లగిశెట్టివిజయ్,పి.ఇ.టి.నాగరాజ్, రమాదేవి తదిరులు పాల్గొన్నారు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**

